క్లుప్తంగా

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

పెద్దదోర్నాల: మండల పరిధిలోని వై.చర్లోపల్లిలో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్‌ ఆదిమూలపు సురేష్‌ సోమవారం పర్యటించనున్నట్లు వైఎస్సార్‌ కాంగ్రెస్‌ పార్టీ మండల కన్వీనర్‌ గంటా రమణారెడ్డి తెలిపారు. సాయంత్రం 4 గంటలకు మండల పరిధిలోని వై.చర్లోపల్లి సచివాలయం పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొననున్నట్లు తెలిపారు. సచివాలయ సిబ్బంది, నాయకులు, అధికారులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

చెవిటి, మూగ, విద్యార్థులకు దరఖాస్తుల ఆహ్వానం

మార్కాపురం: చీమకుర్తి పట్టణంలోని ఎస్‌కేఆర్‌ చెవిటి, మూగ ప్రత్యేక పాఠశాలలో 2023–24లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్‌ ఎస్‌.ఆంజనేయరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 6–18 సంవత్సరాలు లోపు వయస్సు కలిగిన చెవిటి, మూగ విద్యార్థులు, పుట్టుక నుంచి వినికిడి, మాటలు సరిగరానివారు 1–10వ తరగతి వరకు ప్రత్యేక విద్యను అందించనున్నట్లు తెలిపారు. వివరాలకు 9505060361, 9440336730 సంప్రదించాలన్నారు.

ఏపీ పీజీ సెట్‌లో జార్జి విద్యార్థుల ప్రతిభ


వైష్ణవి

మార్కాపురం టౌన్‌: జార్జీ ఫార్మసీ కళాశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ చాటారని కళాశాల ప్రిన్సిపాల్‌ డాక్టర్‌ రాజేష్‌ ఆదివారం తెలిపారు. కళాశాలకు చెందిన 29 మంది విద్యార్థులు ర్యాంక్‌లు సాధించారని తెలిపారు. డి.వైష్ణవి 56, సర్వేష్‌కుమార్‌ 219, శివశంకర్‌ 250, మానస 328, సురేష్‌బాబు 328 ర్యాంక్‌లు సాధించారు. వీరిని డైరెక్టర్‌ ఆదిమూలపు సతీష్‌, అకడమిక్‌ డైరెక్టర్‌ డాక్టర్‌ స్టెల్లా సతీష్‌ అభినందించారు.

అమావాస్య అన్నదానం

యర్రగొండపాలెం: అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితీ ఆధ్వర్యంలో ఆదివారం పేదలకు అన్నదానం కార్యక్రమాన్ని చేపట్టారు. స్థానిక పొట్టి శ్రీరాములు విగ్రం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అన్న ప్రసాదదాత ఇమ్మిడిశెట్టి త్రిపురేశ్వరరావును ఆ సమితీ సభ్యులు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. మిల్లంపల్లి వేణుగోపాల స్వామి దేవస్థానం చైర్మన్‌ యక్కలి భాగ్యారావు, శ్రీశైలం దేవస్థానం కమిటీ మాజీ డైరెక్టర్‌ ఐ.వి. సుబ్బారావు, ఆర్యవైశ్య సంఘం నాయకుడు కందూరి కాశీవిశ్వనాథ్‌ పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ


విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు అందిస్తున్న దృశ్యం

పుల్లలచెరువు: మండలంలోని చిన్న పీఆర్‌సీ తండాలో చదువుకుని, ఉద్యోగాలు చేస్తున్న వారంతా గ్రామ కమిటీగా ఏర్పడి పలు కార్యక్రమాలు చేయడానికి శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా ఆదివారం పాఠశాలలో.. విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు, పెన్సిళ్లు అందించారు. పదో తరగతి, ఇంటర్‌ విద్యార్థులను సన్మానించారు. నాగు నాయక్‌, బిచ్చా నాయక్‌, బాలు నాయక్‌, మంత్రు నాయక్‌ పాల్గొన్నారు.

జనపనార సంచుల తయారీ కేంద్రం పరిశీలన


సూచనలిస్తున్న అధికారులు

గిద్దలూరు రూరల్‌: మండలంలోని దిగువపెట్ట అటవీశాఖ ఆధ్వర్యంలో జనపనార సంచుల తయారీ కేంద్రాన్ని విజిలెన్స్‌ పీసీసీ ఎఫ్‌ డా. కె. గోపినాథ్‌ ఆదివారం సందర్శించారు. సంచుల తయారీ విధానాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. డీఎఫ్‌వోలు వినిత్‌కుమార్‌, నరసింహారావు, శివశంకరరెడ్డి, ఎఫ్‌ఆర్వో జీవన్‌ కుమార్‌, డిఆర్వో వంశీక్రిష్ణ పాల్గొన్నారు.

40 శాతం రాయితీపై డ్రోన్‌లు పంపిణీకి సిద్ధం

బల్లికురవ: ప్రభుత్వం వ్యవసాయంలో కూలీల కొరత, ఖర్చులు తగ్గించుకునేందుకు 40 శాతం రాయితీపై డ్రోన్‌లు అందజేస్తుందని కావాల్సిన రైతులు దరఖాస్తు చేయించుకోవాలని వ్యవసాయాధికారిణి ఎస్‌వీపీ కుమారి ఆదివారం ఒక ప్రటకనలో తెలిపారు. నలుగురు. లేదా ఐదుగురు రైతులు ఒక టీమ్‌గా ఏర్పడి డ్రోన్‌పై అవగాహన పెంచుకుంటే వ్యవసాయంలో ఖర్చులు తగ్గించుకోవచ్చన్నారు. అయితే టీమ్‌లో ఒక్కరు మాత్రం ఇంటర్మీడియేట్‌ చదివి ఉండాలని కుమారి ప్రకటనలో పేర్కొన్నారు.


అలంకరించిన గుంటి గంగా భవాని అమ్మవారు


కొనకనమిట్ల: అలంకరణలో అంకాలమ్మ తల్లి


మార్కాపురం: ప్రత్యేక అలంకారంలో పోలేరమ్మ అమ్మవారు


ప్రత్యేక అలంకరణలో కోటా సత్యమాంబదేవి


ప్రభపై మాట్లాడుతున్న వెంకాయమ్మ, పక్కన ఉడుముల

వైభవంగా అంకాలమ్మ తల్లి జాతర

కొనకనమిట్ల: అంకాలమ్మతల్లి జాతర పురస్కరించుకొని మండల కేంద్రం కొనకనమిట్లలో శని, ఆదివారాల్లో భక్తులు వేలాదిగా అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. బోనాలతో ఆలయం వద్దకు వచ్చి నైవేద్యాలు సమర్పించారు. ముందుగా అమ్మవారి కలశ ఉత్సవం నిర్వహించి భక్తులు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అంకాలమ్మ తల్లిని జెడ్పీ చైర్‌పర్సన్‌ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి, పార్టీ నాయకులు దర్శించుకొని పూజలు చేశారు. వైఎస్సార్‌ కాంగ్రెస్‌ పార్టీ నాయకులు సూరవరపు పెదవెంకటరెడ్డి, పునుగోటి కొండారెడ్డి, యక్కంటి తిరుపతిరెడ్డి, కల్లం దిబ్బారెడ్డి, పగడాల తిరుపతి రెడ్డి, భూషణం, శిగినం కొండయ్య, యలమందారెడ్డి ఆధ్వర్యంలో రెండు, టీడీపీ తరఫున ఒకటి, ఉప సర్పంచ్‌ మెట్టు అల్లూరురెడ్డి తరఫున మొక్కుబడి ప్రభ కలుపుకొని మొత్తం నాలుగు విద్యుత్‌ ప్రభలు ఏర్పాటు చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. పొదిలి సీఐ రాఘవేంద్ర ఆధ్వర్యంలో కొనకనమిట్ల ఎస్‌ఐ కడలి దీపిక తమ సిబ్బందితో పోలీస్‌ బందోబస్తు నిర్వహించారు.

మాటిచ్చాడంటే..చేస్తాడంతే..

ప్రజా రంజకంగా పాలన చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల కోసం ఏదైనా మాటిస్తే తప్పక నెరవేరుస్తాడని జెడ్పీ చైర్‌పర్సన్‌ బూచేపల్లి వెంకాయమ్మ స్పష్టం చేశారు. అంకాలమ్మ తల్లి జాతరను పురస్కరించుకొని మండల కేంద్రం కొనకనమిట్లలో శనివారం రాత్రి గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు ఏర్పాటు చేసిన విద్యుత్‌ ప్రభలపై మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డితో కలిసి ఆమె ప్రసంగించారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్రంలో అభివృద్ధితో పాటు మహిళలకు పెద్దపీట వేస్తున్నారని ఆమె అన్నారు. తొలుత వెంకాయమ్మ, ఉడుములను గ్రామ పార్టీ నాయకులు శాలువా, పూలతో సత్కరించారు. ఎంపీపీ మోరబోయిన మురళీ కృష్ణ యాదవ్‌, జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు, సొసైటీ చైర్మన్‌లు కామసాని వెంకటేశ్వరరెడ్డి, ఉడుముల కాశిరెడ్డి, మాజీ ఎంపీపీ ఉడుముల రామనారాయణ రెడ్డి, మండల పార్టీ కన్వీనర్‌ మోరా శంకర్‌రెడ్డి, సర్పంచ్‌ శిగినం లక్ష్మీతిరుపతమ్మ, కొండయ్య, ఎంపీటీసీ కల్లం సుబ్బమ్మ, దిబ్బారెడ్డి, మండల సచివాలయ కన్వీనర్‌ సూరవరపు పెదవెంకటరెడ్డి, మాజీ సర్పంచ్‌ పునుగోటి కొండారెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు యక్కంటి తిరుపతరెడ్డి, పగడాల తిరుపతిరెడ్డి, పగడల వెంకటేశ్వరరెడ్డి భూషణం, చినపరెడ్డి యలమందారెడ్డి, కోటేశ్వరరెడ్డి, ఎస్సీ, బీసీసెల్‌ నాయకులు చిరుగూరి కోటేశ్వరరావు, శిగినం కొండయ్య, పాలూరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పోలేరమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

మార్కాపురం టౌన్‌: పట్టణ శివారులో వెలసిన శ్రీ అల్లూరి పోలేరమ్మ ఆలయంలో అమ్మవారికి ఆదివారం ప్రత్యేక పూజలను అర్చకులు ఘనంగా నిర్వహించారు. నాగమయ్య పుట్టకు, నాగమయ్య శిలలకు ప్రత్యేక పూజలను భక్తులు నిర్వహించారు. ఈవో చెన్నకేశవరెడ్డి, ధర్మకర్తలు, ఆలయ సిబ్బంది శ్రీధర్‌రెడ్డి పర్యవేక్షించారు.

గుంటి గంగా భవానికి విశేష పూజలు

తాళ్లూరు: జిల్లాలో ప్రసిద్ధి చెందిన గుంటి గంగా భవాని అమ్మవారికి ఆదివారం విశేష పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పొంగళ్లు పెట్టి మొక్కులు తీర్చుకున్నారు. పూజారులు విజయలక్ష్మి, ప్రకాశరావు ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. అమ్మవారికి భక్తులు ఏడు చీరలు బహూకరించారు. ఆలయానికి రూ. 5,540 ఆదాయం వచ్చినట్లు ఆర్‌ఏ శ్రీనివాసరావు తెలిపారు. ఈఓ భాస్కర్‌ రెడ్డి, ఆలయ అధికారి శ్రీనివాసరావు పర్యవేక్షించారు.

చల్లగా దీవించు తల్లీ

పుల్లలచెరువు: చల్లగా దీవించుతల్లీ అంటూ మండలంలోని ఉమ్మడివరంలో ఆదివారం గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆషాడమాసం వస్తే గ్రామల్లో గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేస్తారు. అందులో భాగంగా ఉమ్మడివరం గ్రామ దేవతలైన గంగమ్మ తల్లి, పోలేరమ్మ తల్లికి గ్రామప్రజలు ఊరేగింపుగా బోనాలు చేత పట్టుకుని అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి అమ్మా తల్లీ సకాలంలో వర్షాలు పడి, పాడిపంటలతో తులతూగాలని దీవించుతల్లీ అంటూ మొక్కలు తీర్చుకున్నారు. దీంతో గ్రామంలో సందడి వాతావరణ నెలకొంది.

కోటా సత్యమాంబదేవికి ప్రత్యేక పూజలు

బేస్తవారిపేట: మండలంలోని గొట్టమిండ్ల కోటా సత్యమాంబదేవి, బేస్తవారిపేట, పాపాయిపల్లె గ్రామాల్లోని పోలేరమ్మ ఆలయాల్లో ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. కోటా సత్యమాంబదేవి ఆలయంలో అమ్మవారికి అర్చనలు, సహస్రనామ, కుంకుమపూజలు, అఖండహారతి పూజలు చేశారు. పలు గ్రామాల భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు.

త్రిపురాంతకంలో ప్రత్యేక పూజలు

త్రిపురాంతకం: శ్రీబాలాత్రిపురసుందరీదేవి, శ్రీపార్వతి సమేత త్రిపురాంతకేశ్వరస్వామి వారి ఆలయంలలో అమావాస్య ఆదివారం సందర్భంగా ప్రత్యేక పూజలు జరిగాయి. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.


కొనకనమిట్ల:వెంకాయమ్మను సన్మానిస్తున్న నాయకులు


ఉమ్మడివరంలో అమ్మవారికి బోనాలు సమర్పిస్తున్న భక్తులు


కొనకనమిట్ల:ఆలయం వద్ద భక్తుల సందడి


మార్కాపురంలో కురుస్తున్న వర్షం

వర్షంతో హర్షం

మార్కాపురం టౌన్‌: ఇటీవల ఎండలతో అల్లాడిపోయిన ప్రజలు ఆదివారం కురిసిన మోస్తారు వర్షంతో కొంత మేర చల్లబడ్డారు. గత కొన్ని రోజులుగా ఎండ 40 నుంచి 45 వరకు ఖాయటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అయితే ఆదివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు తీవ్ర ఎండతో పాటు సాయత్రం వర్షం కురవటంతో కాస్త ఉపశమనం కలిగింది. పట్టణంతో పాటు దరిమడుగు పరిసర గ్రామాల్లో ఈదురు గాలులతోపాటు వర్షం కురిసింది.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం


ముండ్లమూరు: ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

ముండ్లమూరు: స్థానిక శ్రీమల్లమాంబసమేత శ్రీమల్లికార్జున స్వామి వారి మొదటి వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు పొంగళ్లు పొంగించి నైవేద్యం సమర్పించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

సీఎం రిలీఫ్‌ ఫండ్‌ చెక్కుల పంపిణీ


సుబ్బారెడ్డిని పరామర్శిస్తున్న జంకె వెంకటరెడ్డి

మార్కాపురం టౌన్‌: సీఎం రిలీఫ్‌ ఫండ్‌ చెక్కులను వైఎస్సార్‌ సీపీ జిల్లా అధ్యక్షులు జంకె వెంకటరెడ్డి ఆదివారం తన నివాసంలో పంపిణీ చేశారు. రాయవరం గ్రామానికి చెందిన చల్లా రోహిత్‌కు రూ. 3,30,000, మార్కాపురానికి చెందిన సానికొమ్ము సాంబశివారెడ్డికి రూ. 50 వేల నగదు చెక్కులను జంకె వెంకటరెడ్డి అందజేశారు. నాయకులు జంకె రామాంజనేయరెడ్డి పాల్గొన్నారు.

మాజీ ఏఎంసీ చైర్మన్‌ను జంకె

అనారోగ్యంతో హైదరాబాద్‌లో చికిత్స పొంది మార్కాపురానికి వచ్చిన మాజీ మార్కెట్‌ యార్డు చైర్మన్‌ గుంటక సుబ్బారెడ్డిని ఆయన నివాసంలో ఆదివారం కలిసి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిపై అడిగి తెలుసుకున్నారు. ఈయన వెంట జంకె కుమారుడు రామాంజనేయరెడ్డి, పంబి వెంకటరెడ్డి ఉన్నారు.


చెక్కులను పంపిణీ చేస్తున్న జంకె వెంకటరెడ్డి

భూసార పరీక్షలతో ఉపయోగాలు

అద్దంకి: భూసార పరీక్ష చేయించడం ద్వారా తగ్గిన సూక్ష్మ పోషకాల భర్తీతో సాగు ఖర్చు తగ్గించుకోవచ్చని మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకట కృష్ణ అన్నారు. మండలంలోని ధర్మవరం గ్రామంలో రైతు పొలాల్లో భూసార పరీక్షకోసం నమూనా మట్టిని సేకరించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ మండలంలో మొత్తం 558 శాంపిల్స్‌ సేకరించనున్నట్లు వెల్లడించారు. ఈ శాంపిల్స్‌ను బాపట్ల మట్టి పరీక్షా కేంద్రానికి పంపి ఫలితాలను రైతులకు తెలియజేస్తామన్నారు. ఫలితాల ఆధారంగా ఏ భూమిలో ఎంత మోతాదులో ఏఏ ఎరువులు ఉన్నాయో, ఎంత మోతాదులో వేస్తే సరిపోతుందో సిఫారసు చేయనున్నట్లు తెలిపారు. ఈ నమూనా సేకరణ కార్యక్రమంలో ఏఈవో కోటేశ్వరరావు, వీఏఏ షారోన్‌ రోజీ రైతులు పాల్గొన్నారు.


మట్టి నమూనా సేకరిస్తున్న అధికారులు

1560 మందికి వైద్య పరీక్షలు


వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్‌ బ్రహ్మానందరెడ్డి

బేస్తవారిపేట: స్థానిక జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో గిద్దలూరుకు చెందిన డాక్టర్‌ బ్రహ్మనంద రెడ్డి వైద్యశాల, ఒంగోలు కిమ్స్‌ వైద్యశాల ఆధ్వర్యంలో ఆదివారం మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. స్పెషలిస్ట్‌ డాక్టర్లు ఎన్‌. బ్రహ్మానందరెడ్డి, ఎస్‌. గాయత్రి, విజయలక్ష్మి, రామాంజనేయులు, ప్రవీణ్‌కుమార్‌, బి. నారాయణరెడ్డి, భరత్‌ కుమార్‌రెడ్డి, మాలకొండారెడ్డి వైద్య పరీక్షలు నిర్వహించారు. 1560 మందికి వైద్య పరీక్షలు చేయగా 278 మందికి కంటి, ఈఎన్‌టీ విభాగంలో 13, జనరల్‌ సర్జరీ 16, వెన్నముఖకు సంబంధించి 6, ఎముకల ఆపరేషన్లు 11 మందికి అవసరమవుతున్నట్లు వైద్యనిపుణులు తెలిపారు. వీరందకి ఆరోగ్యశ్రీ పథకంలో ఉచితంగా ఆపరేషన్‌లు చేస్తామని నిర్వాహకులు తెలిపారు.

నిత్యావసరాల అందజేత


మంచాలు, సరుకులు అందజేస్తున్న రిటైర్డ్‌ డీఈ

అర్థవీడు (కంభం): ఇటీవల గుడిసెలు కాలిపోయి నిరాశ్రయులుగా మిగిలిన అర్ధవీడు చెంచుకాలనీ వాసులకు ఆదివారం ఆలిండియా బిల్డర్స్‌ అసోసియేషన్‌ జిల్లా కార్యదర్శి, రిటైర్డ్‌ డీఈ చేరెడ్డి వెంకటేశ్వరరెడ్డి నిత్యావసరాలు పంపిణీ చేశారు. బాధితులకు మంచాలు, బియ్యం ప్యాకెట్లు, వివిధ రకాల వంట సామగ్రి అందించారు. వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ నిరాశ్రయులైన చెంచుకాలనీ వాసులకు తనవంతు సహాయంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. ఎంపీపీ వెంకట్రావు, మాజీ ఎంపీపీ గొటిక రాజేశ్వరరెడ్డి, వైపీ రమణారెడ్డి, బహుజన పరిరక్షణ సమితి నాయకుడు దాసరి యోబు, రమేష్‌, దండుగ వెంకటేశ్వరరెడ్డి, మాజీ సర్పంచ్‌ చంద్రశేఖర్‌ రెడ్డి, పూసలపాడు సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

వీరరాఘవస్వామికి ప్రత్యేక పూజలు

చీరాల అర్బన్‌: పట్టణంలోని గడియార స్తంభం సెంటర్‌లో వేంచేసియున్న వేదవల్లి, కనకవల్లి సమేత వీరరాఘవస్వామి దేవస్థానంలో ఆదివారం అమావాస్యను పురస్కరించుకుని ప్రత్యేక పూజలు, విశేష అభిషేకాలు నిర్వహించారు. స్వామివారిని విశేష సుగంధ ద్రవ్యాలతో పూజలు నిర్వహించారు. అమావాస్య స్వామివారికి ఎంతో విశిష్టమైన రోజని, కొన్ని సంవత్సరాల ఒకసారి ఇలాంటి అరుదైన రోజు వస్తుందని అర్చకులు దిట్టకవి వాసుదేవాచార్యులు అన్నారు. తమిళనాడులో వీరరాఘవ స్వామి దేవాలయం ఉందని, మన రాష్ట్రంలో చీరాలలో ఈ దేవాలయం ఉందన్నారు. శారీరక, మానసిక రుగ్మతలుంటే స్వామివారికి అత్యంత ప్రీతికరమైన బెల్లాన్ని సమర్పిస్తే వారి కోరికలన్నీ నెరవేరుతాయన్నారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మార్టూరు శ్మశానంలో చోరీ

- రూ.80 వేలు విలువైన ఐరన్‌ మెటీరియల్‌ చోరీ

మార్టూరు: కాదేదీ చోరీకి అనర్హం అంటూ దొంగలు శ్మశాన్ని కూడా వదల్లేదు.. మార్టూరులో చోరులు బరితెగిస్తున్నారు. గత శుక్రవారం రాత్రి రాజుగారిపాలెం, బొబ్బేపల్లి గ్రామాల్లో 30 మందికి పైగా రైతులు వ్యవసాయ మోటార్లకు చెందిన రూ 50 వేలు విలువైన వైరు చోరీకి గురైన సంగతి మరువక ముందే శనివారం రాత్రి మార్టూరు హిందూ శ్మశాన వాటికలో దొంగతనానికి పాల్పడ్డారు. పోలీసుల వివరాల మేరకు.. స్థానిక బలరాం కాలనీ సమీపంలో హిందూ శ్మశాన వాటిక ఉంది. గ్రామ ఉపసర్పంచ్‌ కాకోలు రామారావు ఇటీవల కాలంలో గ్రామస్తుల సౌకర్యం కోసం శవ దహన సంస్కారాలకు ఇబ్బంది కలుగ కుండా రూ.80 వేలు తన సొంత నిధులతో ఐరన్‌ ఫ్రేము ఏర్పాటు చేయించారు. ఈ క్రమంలో ఆదివారం ఉదయం పొలం పనుల కోసం వెళుతున్న రైతులు శ్మశానంలో గుర్తు తెలియని వ్యక్తులు ప్లేట్లను అపహరించిన సంగతి గమనించి ఉప సర్పంచ్‌ కాకోలు రామారావుకు సమాచారం అందించారు. రామారావు ఫిర్యాదుపై ఎస్సై కమలాకర్‌ ఘటనా స్థలికి వెళ్లి చోరీ జరిగిన తీరు పరిశీలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.


అపహరణకు గురైన ఐరన్‌ ప్లేట్లు

ఇన్‌చార్జి గ్రామకార్యదర్శుల నియామకం

తాళ్లూరు: మండలంలో మూడు పంచాయతీలకు కార్యదర్శులను నియమిస్తూ ఎంపీడీఓ వై. శ్రీనివాసరావు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. విఠలాపురం గ్రామకార్యదరి సోము భాగ్యలక్ష్మిని మన్నేపల్లి పంచాయతీ గ్రామకార్యదర్శిగా, తాళ్లూరు గ్రామకార్యదర్శి జె. లక్ష్మీకాంత్‌ శివరామపురం ఇన్‌చార్జి గ్రామ కార్యదర్శిగా, దోసకాయలపాడు కార్యదర్శిగా.. బాచిన రేణుకను లక్కవరం ఇన్‌చార్జి కార్యదర్శిగా నియమించారు.

ఎస్సీ హాస్టల్‌లో ప్రవేశాలు

బేస్తవారిపేట: స్థానిక ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలో 3వ తరగతి నుంచి 10వ తరగతి చదివే విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని హాస్టల్‌ వార్డెన్‌ ఎం. శివశంకర్‌ తెలిపారు. 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌, ట్యూటర్స్‌తో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తామన్నారు.

నేడు పోతలపాడులో గడప గడపకు మన ప్రభుత్వం

తర్లుపాడు: మండలంలోని పోతలపాడు సచివాలయం పరిధిలో సోమవారం సాయంత్రం 4 గంటలకు ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ భూలక్ష్మీ రామసుబ్బారెడ్డి, వైఎస్సార్‌ సీపీ మండల పార్టీ కన్వీనరు మురారి వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. మండల ప్రజాప్రతినిధులు, అధికారులు, వైఎస్సార్‌ సీపీ శ్రేణులు పాల్గొనాలని కోరారు.